GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 220 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 01-02-2025 | పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

# నాన్న డబ్బులు పంపండి

- తలకిందులైన భారతీయ విద్యార్థుల తలరాత
- అమెరికాలో ఆర్థిక కష్టాలు

**టి మీడియా, జనవరి 31,ఢిల్లీ:**

క్యాంపస్ బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ చదువుకుంటున్న విద్యార్థులపై అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిఘా పెట్టారు. ఎప్పుడు సోదాలు చేస్తారో తెలియదు. పట్టుబడ్డారో బేడీలు వేసిమరి స్వదేశానికి పంపించేస్తారు. అందుకే కొన్ని నెలల వరకు ఉద్యోగం మానేస్తున్నాను, ఇక నుంచే మీరే నెలవారీ ఖర్చులకు డబ్బులు పంపించాలి. - టెక్సాస్‌లో ఎంఎస్ చదువుతున్న కూకట్‌పల్లికి చెందిన ఓ విద్యార్థి తండ్రికి చెప్పిన విషయం

**చుట్టూ సమస్యలే**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాకతో అక్కడున్న భారతీయ విద్యార్థులకు కష్టాలు చుట్టుకున్నాయి. ఒకవైపు రుపాయితో పోలిస్తే అమెరికా డాలర్? విలువ రోజురోజుకు పెరిపోతుంది. మరోవైపు చదువుకుంటున్న క్యాంపస్? బయట పార్ట్?టైమ్? కొలువులు చేసుకోలేని పరిస్థితి తలెత్తడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన పరిస్థితి నెలకొంది. అక్రమ వలసదారులను గుర్తించేందుకు ఇమిగ్రేషన్ అధికారులు సోదాలు చేస్తూ కఠినంగా వ్యవహరిస్తున్నారు. తమపైనా పెట్టారని భావిస్తున్న విద్యార్థులు పార్ట్?టైమ్? ఉద్యోగాలను మానేస్తున్నారు.

నిబంధనల ప్రకారం ఎఫ్-1 వీసాపై అమెరికాలో చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు తమ విద్యాసంస్థలో వారానికి 20 గంటల చొప్పున ఆన్? క్యాంపస్? జాబ్? పేరిట పార్ట్?టైం ఉద్యోగం చేసుకోవచ్చు. అలా కాకుండా ఇంటర్న్?షిప్స్? కూడా చేసుకోవచ్చు. వేసవి సెలవులు, సెమిస్టర్ల మధ్య వ్యవధిలో వారానికి 40 గంటలు పని చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.



చదువుకుంటూ ప్రాంగణం బయట మాత్రం పార్ట్?టైమ్? పని చేయడానికి వీల్లేదు. అయితే అందరికీ క్యాంపస్?లో కొలువులు దొరకవు. ఈ నేపథ్యంలో చాలామంది మన విద్యార్థులు క్యాంపస్? బయట పార్ట్?టైమ్? ఉద్యోగాలు చేస్తున్నారు.

**విస్తృతంగా తనిఖీలు**

సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకులు, హొటళ్లు తదితరాల్లో పని చేస్తారు. అయితే వీటిల్లో స్థానికులు పనిచేస్తే గంటకు 20-30 డాలర్లు ఇవ్వాలి, అదే భారతీయ విద్యార్థులకు అయితే గంటకు 6 నుంచి 10 డాలర్లు ఇచ్చినా పని చేస్తారు. అందుకే ఆయా వ్యాపార యజమానులు మన వారికి అవకాశమిస్తుంటారు. ఆ మొత్తంతో విద్యార్థులు జీవన వ్యయంతో పాటు ఫీజులు కూడా చెల్లిస్తూ తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసుకుంటున్నారు. ఈ కొలువులు నిబంధనలు విరుద్ధం కావడంతో ఇలాంటి వారిని, అక్రమంగా అమెరికాలో ఉంటున్న వారిని గుర్తించేందకు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

**జీవితంలో అమెరికా వెళ్లలేరు**

ఇలా క్యాంపస్? బయట ఉద్యోగం చేస్తూ వారికి దొరికితే వీసా రద్దు చేసి స్వదేశానికి పంపించేస్తారు. ఇదే జరిగితే మళ్లీ జీవితంలో అమెరికా వెళ్లలేరు. ఈ భయంతో వేలాది మంది భారతీయ విద్యార్థులు పార్ట్?టైమ్? ఉద్యోగాలు మానేస్తున్నారు. అయితే ఈ పరిస్థితి కొన్ని నెలల్లో ఈ పరిస్థితి సర్దుకుంటుందని ఆశాభావంతో ఉన్నారు. అప్పటివరకు నెలవారీ ఇంటి అద్దె, భోజనం తదితర ఖర్చులకు నగదు పంపాలని భారత్?లో ఉన్న తల్లిదండ్రులకు ఫోన్ చేసి కోరుతున్నారు. ప్రాంతాలను బట్టి నెలవారీ ఖర్చు రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఉంటుందన్నారు.

**సగానికి పైగా తెలుగువారు**

అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 'ఓపెన్ డోర్?' నివేదిక ప్రకారం 2023-24 ప్రకారం అక్కడి అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్?దే ప్రథమ స్థానం. అమెరికాలో 11.26 లక్షల మంది విదేశీ విద్యార్థులుండగా అందులో భారతీయ విద్యార్థులు 3.30 లక్షల మంది ఉన్నారు. అంటే ప్రతి 100 మంది అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు 30 మంది భారతీయులే. వారిలో తెలుగు రాష్ట్రాల వారే 56 శాతం మంది ఉన్నారు.ఓ హొటల్?లో 10 మంది సిబ్బంది ఉంటే అందులో ఏడెనిమిది మంది ఇలా నిబంధలకు విరుద్ధంగా పార్ట్?టైమ్? ఉద్యోగం చేసేవాళ్లే. ఇప్పుడు ఒకేసారి వారందరూ మానేస్తే వ్యాపారాలు దెబ్బంతిటాయి. వ్యయం పెరుగుతుంది. దీనిపై నిర్వాహకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. ఒకవేళ రెస్టారెంట్లు, హొటళ్లు మూసివేస్తే స్థానికులకు ఇబ్బందవుతుంది. 'సంపాదించు ఖర్చు చేయి' తరహా ఆర్థిక విధానం అమెరికావాసులది. ఇంట్లో వంటచేసుకోవడం తక్కువ. ఈ నేపథ్యంలో ఏప్రిల్? వరకు మాత్రమే పార్ట్?టైమ్ ఉద్యోగాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవచ్చు. ఆ తర్వాత పరిస్థితితో మార్పువచ్చే అవకాశముంటుందని వరల్డ్? వైడ్ ఎడ్యు కన్సల్టెండ్ ఎండీ వీఆర్ ఉడుముల అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఉపాధ్యాయుడు, సిరిసిల్ల**

మా ఇద్దరు కుమారులూ అమెరికాలో ఉంటున్నారు. పెద్దవాడి చదువు పూర్తయి హెచ్?1బీ వీసా ద్వారా ఉద్యోగం చేశాడు. ఇప్పుడు అది రెన్యువల్ కాలేదు. చిన్న కుమారుడు ఇటీవలే ఎంఎస్? పూర్తి చేశాడు. ఆప్షనల్? ప్రాక్టికల్? ట్రైనింగ్? ద్వారా ఉద్యోగం రాలేదు. దీంతో పార్ట్?టైం కొలువు చేస్తున్నాడు. తాజా పరిణామాలతో ఇమ్మిగ్రేషన్? అధికారులకు దొరికితే మొదటికే మోసం వస్తుందని భావించి దాన్ని మానేశాడు

**బంధువుల ఇంట్లో ఉంటున్నా**

నేను ఎంఎస్ పూర్తయినప్పటి నుంచి ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్నా. ట్రంప్ వచ్చాక ఉద్యోగావకాశాలు పెరుగుతాయని భావించాం. తీరా ఇప్పుడు పార్ట్?టైమ్? ఉద్యోగాలు కూడా లేకుండా చేశారు. కన్సల్టెన్సీలో ఉద్యోగం చూపుతూ వీసా గడువు పెంచుకుంటున్నాను. వేతనం లేక, సొంతంగా ఖర్చులు భరించలేక బంధువుల ఇంట్లో ఉంటున్నా." - కాలిఫోర్నియాలో ఉంటున్న మియాపూర్‌కు చెందిన ఓ యువకుడి ఆవేదన

## సినిమా డైలాగులు వద్దు

- అసెంబ్లీకి రా లెక్కలు చెప్తాం
- సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా జనవరి 31 ,రంగారెడ్డి:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ, తెలంగాణను అప్పుల గడ్డకెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.సినిమా డైలాగులు వద్దు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుదామని అనుకుంటే,ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజంగా నీకు గట్టిగా కొట్టే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు.అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమేనని,అన్నారు ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటు న్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీ లను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..

## రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా వ్యాఖ్యలు


- క్షమాపణకు బీజేపీ డిమాండ్

**టి మీడియా, జనవరి 31,ఢిల్లీ: :**

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రపతి భవన్ ఖండించింది. రాష్ట్రపతి ప్రసంగంపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు అత్యున్నతమైన గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని తెలిపింది. ఈమేరకు ఓ అధికారిక ప్రకటనను విడుదల చేసింది.ఈ అంశంపై బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రులు కూడా స్పందించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లాంటి నేతలు ఇలాంటి మాటలు మాట్లాడకూడదని మండిపడ్డారు. శుక్రవారం ఉదయం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీని మీడియా పలకరించింది. ఆ సమయంలో ప్రసంగం చివరకు వచ్చేసరికి రాష్ట్రపతి ముర్ము బాగా అలసిపోయారని, అతి కష్టం మీద మాట్లాడినట్లు కనిపించారని సోనియా వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక భావజాలం బయటపడింది : జేపీ నడ్డా**

సోనియా గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఘాటుగా స్పందించారు. రాష్ట్రపతి ముర్మును ఉద్దేశించి చులకన అనే పదాన్ని సోనియాగాంధీ ప్రయోగించడాన్ని తాను, ప్రతీ బీజేపీ కార్యకర్త బలంగా ఖండిస్తారని ఆయన తెలిపారు. "కాంగ్రెస్ పార్టీలో పాతుకుపోయిన పేదల వ్యతిరేక, గిరిజన



వ్యతిరేక భావజాలం బయటపడింది. ఈ అంశంపై కాంగ్రెస్ బేషరతుగా రాష్ట్రపతికి, దేశంలోని గిరిజన వర్గానికి క్షమాపణలు చెప్పాలి" అని జేపీ నడ్డా డిమాండ్ చేశారు.

**ముర్ముకు క్షమాపణ చెప్పాల్సిందే : కిరణ్ రిజిజు**

సోనియాగాంధీ, ఇతర విపక్ష నేతలు రాష్ట్రపతి ప్రసంగంపై చేసిన వ్యాఖ్యలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. "ద్రౌపది ముర్ము మన దేశ రాష్ట్రపతి, ఆమె ఓ గిరిజన వనిత. ఇక్కడ బలహీనమైన అంశమేం ఉంది? ద్రౌపది ముర్ము దేశం కోసం ఎంతో సేవ చేశారు. సామాజిక సేవకు ఆమె జీవితాన్ని అర్పించారు. ముర్ము మన దేశం కోసం చేసిన సేవను విపక్ష నేతలు కనీసం ఊహించనూ లేరు. వాళ్లు తప్పకుండా ఆమెకు క్షమాపణలు చెప్పాల్సిందే" అని ఆయన డిమాండ్ చేశారు.


**జమీందారీ మనస్తత్వం బయటపడింది**

సోనియాగాంధీ వ్యాఖ్యలతో ఆమె జమీందారీ మనస్తత్వం మరోసారి బయటపడిందని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాల్వీయ విమర్శించారు. రాష్ట్రపతి లాంటి అత్యున్నత స్థాయిలో ఉన్నవారిని ఉద్దేశించి చులకన వంటి పదాలను ప్రయోగించడం సరికాదన్నారు. రాష్ట్రపతి కార్యాలయాన్ని అగౌరవపరిచేలా సోనియాగాంధీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.గతంలోనూ కాంగ్రెస్ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేశారని అమిత్ మాల్వియ ఆరోపించారు. తొలిసారిగా ఒక గిరిజన మహిళ దేశ అత్యున్నత హొదాలో ఉండటాన్ని చూసి ఈ విధంగా మాట్లాడటం సరికాదన్నారు. "నిత్యం చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా రాష్ట్రపతిని గౌరవపూర్వకంగా కలవలేదు. నిజానికి వాళ్లకు రాజ్యాంగంపై గౌరవం లేదు. దళితులు, ఓబీసీలు, గిరిజనులంటే కాంగ్రెస్‌కు పట్టదు" అని అమిత్ మాల్వియ మండిపడ్డారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. "నా తల్లి 70-80 ఏళ్ల వయసు ఉన్న మహిళ. రాష్ట్రపతి అంత సుదీర్ఘమైన ప్రసంగాన్ని చదివారు. ఆమె అలసిపోయి ఉంటారు. సోనియా ఎప్పుడూ రాష్ట్రపతిని గౌరవిస్తారు. ఆ విషయాన్ని మీడియా వక్రీకరించడం చాలా దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. బీజేపీ మొదట క్షమాపణ చెప్పాలి" అని ప్రియాంక డిమాండ్ చేశారు.

## నేను కొడితే మామూలుగా ఉండదు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్
- ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాల
- కార్యకర్తల సమావేశంలో కేసీఆర్

**టి మీడియా, జనవరి 31,హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని, ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. గజ్వేల్?లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల జరిగిన సమావేశంలో ప్రభుత్వంపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో 4 నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని ఎ ి రి స ి తి రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైందని, తెలంగాణకు ఇదో మంచి గుణపాఠమని కేసీఆర్ అన్నారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, బీఆర్?ఎస్? హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయిందని ఆరోపించారు. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయని, మరో 4 నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని అన్నారు. భూముల ధరలు బాగా పడిపోయాయని, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిందని విమర్శించారు.భూముల ధరలు అమాంతం పడిపోయాయి : పోరాటం చేస్తే తప్ప ప్రభుత్వం దిగిరాదని అన్నారు. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ శక్తి ఏంటో చూపించి, కాంగ్రెస్ మెడలు వంచుతామని హెచ్చరించారు. అత్యాశకు పోయి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని, తులం బంగారం ఇస్తారని ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారని అన్నారు. రైతు భరోసా ఇస్తారో లేదో ఇచ్చినా కూడా మోసమే ఎన్నికల కోసమే ఇస్తారని అన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని, మన విజయం, తెలంగాణ ప్రజల విజయం కావాలని పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని జనం ఓట్లేశారు**

ఎన్నో ప్రభుత్వాలను చూశానని, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని కేసీఆర్ పేర్కొన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్ల కనపడితే జనాలు కొట్టేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారని, బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని జనం ఓట్లేశారని తెలిపారు. ఫాం హౌస్ ఫాం హౌస్ అని అంటారని, ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్ల ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వుకోమందామని ఎద్దేవా చేశారు. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమేనని, అందులో అనుమానం ఏమీ లేదని కేసీఆర్ పేర్కొన్నారు.

**గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా**

ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే పడుకున్నాయని, సంగమేశ్వరం, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని విమర్శించారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని, కొడితే మామూలుగా కాదు గట్టిగా కొట్టడం నా అలవాటని అన్నారు. ఫిబ్రవరి చివరిలో భారీ బహిరంగ సభ పెడతామని వెల్లడించారు.



## 3రెట్లు వేగంతో ఎన్డీఏ పాలన

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయసభలను రాష్ట్రపతి ప్రసంగం

**టి మీడియా, జనవరి 31, ఢిల్లీ :**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారం వ్యక్తం చేశారు రాష్ట్రపతి. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.

**బడ్జెట్ లో వారికి ప్రాధాన్యం : ముర్ము**

ప్రయాగ్ రాజ్?లో మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయని ద్రౌపదీ ముర్ము వ్యాఖ్యానించారు. ఇటీవల రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె వెల్లడించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే

3లో..

## రథసప్తమి సందర్భంగా పలు సేవలు రద్దు

- తిరుమల తిరుపతి దేవస్థానం

**టీ మీడియా,జనవరి 31, తిరుమల:**



శ్రీవారి భక్తులకు ముఖ్య గ ి వ ు ని క ి ? . రథసప్తమి(ఫిబ్రవరి 4)నాడు పలు సేవలను రద్దు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్? బీఆర్? నాయుడు తెలిపారు. తిరుమలలో మినీ బ్రహ్మోత్సవాలుగా భావించే ఈ రథసప్తమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యాలూ కలగకుండా స్వామి దర్శనం కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే పలు సేవలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.రథసప్తమి వేడుకలకు సంబంధించి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 5వ తేదీవరకు మూడు రోజుల పాటు తిరుపతిలో జారీ చేసే సర్వదర్శనం టోకెన్లను రద్దు చేస్తున్నట్లు బీఆర్? నాయుడు వివరించారు. భక్తులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే రథసప్తమి రోజు తిరుమల శ్రీవారికి నిత్యం జరిపించే అష్టాదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ వంటి ఆర్జిత సేవలను రద్దు చేసి ఏకాంతంగా నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రవాస భారతీయులు(%చీ=×%), చిన్న పిల్లల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు కల్పించే ప్రివిలేజ్ దర్శనాలు రథసప్తమి రోజు ఉండవని వివరించారు.వీఐపీ బ్రేక్? దర్శనాలు రద్దు: ఫిబ్రవరి 4 మంగళవారం రథసప్తమి పర్వదినం సందర్భంగా వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ప్రొటోకాల్ ఉన్న ప్రముఖులకు తప్పించి మిగిలిన వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

మిగతా 3లో..

# వృద్ధులకు అవగాహన కల్పించి న్యాయం చేస్తాం

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**




వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతే కాకుండా, ఆ చట్టం ద్వారా వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వృద్ధులకు, ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ఎంతమంది వృద్ధులు ఉన్నారనే వివరాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తద్వారా గ్రామాలు మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్ ఆక్టివిటీ కమిటీలను ఏర్పాటు చేసి నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు నేరుగా ఆర్డిఓ ను సంప్రదించవచ్చు అని చెప్పారు. వృద్ధుల నుంచి దరఖాస్తు స్వీకరించిన అనంతరం 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపాలని ఆదేశించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించని వారికి జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో రెండు అప్పిలేట్ దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో ఒక దరఖాస్తు పైన ఆర్డర్ వచ్చిందని, మరొక దానిపై హైకోర్టు స్టే ఉందని చెప్పారు.

ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, వృద్ధులకు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వనపర్తి లో నడుపుతున్న వృద్ధాశ్రమానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు పైన జిల్లా సంక్షేమ అధికారి కి సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. అంతే కాకుండా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా కూడా సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, విలేజ్ ఇన్ పార్ట్నర్షిప్ ఎన్జీవో అధ్యక్షులు నాగేంద్ర స్వామి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# భయం విడితే విజయం మీదే

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**



భయం వీడితే విజయం మీది అవుతుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అన్నారు .శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని భయం విడితే విజయం మీదే అవుతుందని అన్నారు ప్రతి విద్యార్థి నిరంతరం సాధనం చేయడం వల్ల సబ్జెక్టుపై అవగాహన పెరిగి పరీక్షలు అంటే భయం ఉండదని తెలిపారు. మీకు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినట్టయితే దానిపై ఎక్కువ అవగాహన పెంచుకోవడం వలన ఆ సబ్జెక్టు మీకు ఈజీగా మారుతుందని అన్నారు. మార్చిలో నెలలో ఉన్నాయి ఎగ్జామ్స్ అని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం సాధన చేయాలి అని చెప్పారు . విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమని ఇక్కడ మీరు మంచి మార్కులతో పాస్ అయితే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చు అని అన్నారు. మన జీవితంలో ఏది జరిగినా కూడా కుంగిపోద్దని నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇటీవల భారీగా మేస్, కాస్మోస్టిక్ చార్జీలు భారీగా పెంచిందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మీరు మరింత ఉన్నత చదువులు చదవాలని కోరారు మీరు మంచి మార్కుతో పాస్ అయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉంటున్న వసతి గృహానికి మీకు మంచి పేరు వస్తుందని తెలిపారు. అనంతరం నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఏం, మల్లికార్జున్, టీచర్లు వసతి గృహ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆత్మార్పణంలో పాల్గొన్న భక్తులు

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి, పూరి బాలరాజు, బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తి శ్యామలంగా ఎవరికి ప్రజలకు కష్టాలు రాకూడదని తెలపడం జరిగింది. మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు , పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఆర్యవైశ్య మహిళా సంఘం వారు తామర గింజలతో 25 అమ్మవారు కలశంలో పెట్టడంతో ప్రత్యేక ఆకర్షణ చేశారు. 102 గోత్రాలు 108 మంగళ హారతులతో ప్రత్యేక పూజలు ఆలయ పూజారి చంద్రశేఖర్ శర్మ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దాచ శివకుమార్, న్యాయవాది కోట్ర రామకృష్ణ , పట్టణ అవోప అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు, వర్తక సంఘం సీనియర్ కమిటీ నాయకులు కలకొండ బాబు, యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, జర్నలిస్ట్ మారం గోవిందు గుప్తా, కూన శివ, గుబ్బ ప్రణీత్, కూన చందు, ఈపూరి భరత్ , కూన శ్రీకాంత్, మెడిశెట్టి బాలకృష్ణ , కున శివ, కళ్యాణ్, రమణ, నవీన్, కల్వ భుపేష్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి , అనంత ఉమామతి , గుబ్బ మాధవి, కొండూరు మంజుల, ప్రవీణ్, కొంపల శ్రీలక్ష్మి, ఆర్యవైశ్య మహిళలు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# విద్యుత్ పవర్ ప్లాంట్ ప్రారంభించాలి

● ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**టీ మీడియా,జనవరి 31,గోదావరిఖని :**



రామగుండంలో 1800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను అతి త్వరలో పనులను ప్రారంభించాలని ముఖ్యమంత్రి ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శుక్రవారం వారి నివాసంలో కలసి రామగుండం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగలరని కోరిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండం లో అమలు చేస్తున్న విధానం గురించి మరియు పెండింగ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించారని,రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇలా రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రామగుండం ప్రజల పక్షాన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు.



## ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు విరాళం

**టీ మీడియా, జనవరి 31, మేడ్చల్:**

దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లో నూతన శివాలయం నిర్మాణానికి విరాళం కొరకు రాష్ట్ర యువ నాయకులు బొంగు నూరి కిషోర్ రెడ్డి( బి కే ఆర్ ) గారిని డి పోచంపల్లి తమ ఆఫీస్ వద్ద శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు ఆయన వెంటనే స్పందించి శివాలయం నిర్మాణానికి విరాళంగా లక్ష రూపాయలు ఇచ్చారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు, సతీష్, జయ సారధి పాల్గొన్నారు.



# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా, జనవరి31, మేడ్చల్:**

టీ మీడియా 2025 క్యాలెండర్ని డి పోచంపల్లి తన కార్యాలయం యందు కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం మేడ్చల్ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ ప్రశాంత్, నాయకులు సుధాకర్ రెడ్డి, సతీష్, జయ సారధి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం పై నిత్యం కృషి

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, జనవరి 31, మేడ్చల్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారీకార్యాచరణలో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూనియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీప్రతిరోజుఅందుబాటులోఉంటానన్నారు. అధైర్యపడవద్దు మీ అందరికీ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో అల్పాహారము వితరణ

**టీ మీడియా జనవరి 31 కొత్తకోట:**



మహా కుంభమేళ భక్తులకు కాశి పుణ్యక్షేత్రంలో కొత్తకోట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో లాసన్ రోడ్ నియమాయి మందిర్ దగ్గర గల బోలా శంకర వాసవి అన్నపూర్ణ సత్రం వద్ద అల్పాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విశేషా స్పందన లభించిందని గుంత మల్లేష్ తెలిపారు.

# అర్హులకు ఇల్లు ఇల్లు స్థలాలు కేటాయించాలి

**టీ మీడియా, జనవరి 31, ఆత్మకూరు :**



అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అనేక అవకతవకలు జరిగాయని, అర్హులకు ఇల్లు కేటాయించకుండా 10 వార్డులో అనర్హులకు కేటాయించారని, ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులకు ఇల్లు ఇవ్వని పక్షంలో రాబోయే రోజుల్లో బిజెపి ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, సీనియర్ నాయకులు మేరువరాజు క్యామ భాస్కర్, బురుజు భీమిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ గా వసంత బాధ్యతల స్వీకరణ

**టీ మీడియా,జనవరి 31 , కాప్రా :**



జవహర్ నగర్ కమిషనర్ గా ఎన్ వసంత శుక్రవారంబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ కార్పొరేషన్ప్రజలకు సత్వర సేవలు అందేలా కృషి చేస్తానని అన్నారు. ఇక్కడ పనిచేసిన డాకు నాయక్జీహెచ్ఎంసీకి బదిలీకాగా ఆమనగల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసిన వసంతజవహర్ నగర్ కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు నూతన కమిషనర్ కు మేనేజర్ నగేష్ బాబు ,ఆర్వో వెంకటేశం, ఎల్లమ్మ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశం

● ముఖ్య అతిథులుగా సునీల్ వాల్మీకి

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పరిధిలోని శ్రీరంగాపూర్ మండలములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం పాత్రికేయల సమావేశం సాగర సంగం కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ మాధవరావు సునీల్ వాల్మీకి రావడం జరిగింది. ఈ సమావేశంలో మండల నాయకుల ఆధ్వర్యంలో మండల సోషల్ మీడియా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. సోషల్ మీడియా మండల కన్వీనర్గా జె పర్వతాలు, ప్రధాన కార్యదర్శి విష్ణు సాగర్, కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి వెంకటాపూర్ పరుశురాం, జానంపేట ఖయ్యూం, సేరుపల్లి నుండి రాము యాదవ్ శ్రీను, నాగరాల నుండి శరత్, నాగసానిపల్లి నుండి రాఘవేందర్, తాటిపాముల నుండి జీ రమేష్, కమలాపురం నుండి విజయ్ కుమార్ రెడ్డిలను మండల సోషల్ మీడియా కమిటీ సభ్యులుగా ప్రకటించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన మండల సోషల్ మీడియా కన్వీనర్ జె.పర్వతాలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ నను ఎంపిక చేయడం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మండల నాయకులు మరియు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ లు కలిసి నూతన సోషల్ మీడియా కన్వీనర్ను శాలువాతో సన్మానించడం జరిగింది. పత్రికా సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు గౌడ నాయక్ మాట్లాడుతూ ఆరు పథకాలనే సాకుతో ప్రజలను మరియు రైతులను 420 రోజులుగా పబ్బం గడుపుతుందని, ఇట్టి విషయాన్ని మండల ప్రజలందరూ గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి మాట్లాడుతూ బిజెపి ఎంపీ బండి సంజయ్ తెలంగాణ గద్దర్ను అవమానపరుస్తూ సమంజసం కాదని, గద్దర్ ని అవమానించి మాట్లాడటం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, పృథ్వీరాజ్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గౌడ నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పర్వతాలు, సోషల్ మీడియా కార్యదర్శి విష్ణు సాగర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ బక్కన, మాజీ సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ శివసాగర్, అర్జున్ యాదవ్, సంపత్ కుమార్ నాయుడు, సూర్యవంశం రాజు ( పాలరాజు ), కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్, గుంటి వెంకటేష్, గుంటి కృష్ణయ్య, సిరజుద్దీన్, విజయ్ వర్ధన్ రెడ్డి, పరశురాం, రాఘవేందర్, శరత్ లు పాత్రికేయ సమావేశంలో జె..పర్వతాలు మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పాల్గొనడం జరిగింది.



## సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**

సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. సతీష్, గంధం నాగరాజ్, చీర్ల చందర్, జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

● బి ఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్

**టీ మీడియా, జనవరి 31,వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ను ఘనంగా సన్మానించి అభినందిచారు. మున్సిపల్ పాలక వర్గాలు ముగిసిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ చైర్మన్ లను వైస్ చైర్మన్ లను హైదరాబాద్ తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో నగర పాలికల్లో అద్భుతమైన అభివృద్ధి కేసీఆర్ అధ్యక్షతన జరిగిందని భారత దేశంలోనే తెలంగాణ మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు ఆదర్శంగా నిలిచి దేశంలో ఎక్కువ సంఖ్యలో అవార్డులను పొందాయని ఇందుకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పాత్ర ఎంతో గొప్పదని ఇలాంటి స్ఫూర్తి మునుముందు కొనసాగాలని అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తూ రానున్న కాలంలో మంచి భవిష్యత్తు పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ మధుసూదన్ రావు , మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి , మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్, తెలంగాణ భవన్ ఇంచార్జ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్ లు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**



సీనియర్ విభాగ వృషభరాజ బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. బండ లాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజక వర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ నూతన అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్ వనపర్తి పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినటువంటి ఎన్ వెంకటేశ్వర్లు ను , అలాగే ఎమ్మార్వో రమేష్ రెడ్డిని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ , బిజెపి నాయకులు ఉందే కోటి అంజి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు మండ్ల రాజు, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆగు పోగు చాణిక్య మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది.



## ఆస్పత్రిలోని ఎన్సిడి క్లినిక్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు , జిల్లా అధికారి ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా ఆస్పత్రిలోని ఎన్సిడి క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లినిక్ కు వచ్చిన పేషంట్ల వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రోగులకు సరైన మందులు నెలకు సరిపడా ఇవ్వాలని, వారికి పౌష్టికాహారము వ్యాయామము పట్ల అవగాహన కలిగించాలని అక్కడి సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డాక్టర్ వంశీకృష్ణ, మహేశ్వర చారి, శ్రీనివాస్ కొండ పాల్గొనడం జరిగింది.

# కేజ్రీవాల్‌కు బిగ్ షాక్

- 7మంది ఎమ్మెల్యేల రాజీనామా



**టి మీడియా, జనవరి 31ఢిల్లీ :**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు.ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బిఎస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు.రాజీనామా చేసిన ఎమ్మెల్యేలుః భావనా ??గౌర్ %-% పాలం నరేష్ యాదవ్ %-% మెహ్రౌలీ రాజేష్ రిషి %-% జనక్‌పురి మదన్ లాల్ %-% కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా %-% త్రిలోక్‌పురి %దీ వా% జూన్ %-% బిజ్వాసన్ పవన్ శర్మ %-% ఆదర్శ్ నగ్రరోహిత్ కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. "మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు." అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు.మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, "నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది" అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు.జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, "అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను." అంటూ రాసుకొచ్చారు.రేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో "నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు" అని రాశారు." మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు." అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మహాకుంభ మేళాలో మరో ప్రమాదం

- కుప్పకూలిన పిపా వంతెన

**టి మీడియా, జనవరి 31,ప్రయాగ్‌రాజ్:**



మహాకుంభ్‌లో మరో ప్రమాదం జరిగింది. శుక్రవారం(జనవరి 31) మధ్యాహ్నం పవిత్ర సంగం ప్రాంతం వెలుపలి ఫఫామౌ ప్రాంతంలో గంగా నదిపై నిర్మించిన పిపా వంతెన ఒక్కసారిగా విరిగిపోయింది. వంతెన కూలిపోవడంతో చాలా మంది చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి తీవ్రంగానే ఉంది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జనవరి 29న మౌని అమావాస్య స్నానం రోజు సంగం ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మరణించగా, 60 మంది గాయపడ్డ సంగతి తెలిసిందే.. మౌని అమావాస్య రోజు నుండి మహాకుంభానికి పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర స్నానానికి తరలివస్తున్నారు. ప్రయాగ్‌రాజ్ నగర ప్రాంతం నుండి సంగం ప్రాంతం వరకు భక్తుల ప్రవాహం కొనసాగుతోంది. ఎక్కడ చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. వీరంతా బసంత్ పంచమి స్నానానికి సంగం ప్రాంతంలో విడిది చేస్తున్నారు. ఇతర భక్తులు కూడా అక్కడికి చేరుకుంటున్నారు.ఈ ప్రమాదం జరిగిన ఫాఫమౌ ప్రాంతానికి సంగమం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. లక్నో, రాయ్‌బరేలీ, అయోధ్య, అమేథీ, సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్‌ల నుంచి భక్తులు ఈ మార్గం గుండా వచ్చి వెళుతున్నారు. ఫాఫమౌలో గంగా నదిపై రెండు లేన్ల వంతెనను నిర్మించారు. మహాకుంభాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు రెండు లైన్ల వంతెనకు ఆనుకుని పిపా వంతెనను నిర్మించింది. అంతే కాకుండా స్టీల్ బ్రిడ్జిని కూడా నిర్మించారు. దీని ద్వారా భక్తులు వచ్చి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

## లేడీ అఘోరీ హల్‌చల్

- పెట్రోల్‌తో వృద్ధుడిపై దాడికి యత్నం

**టి మీడియా, జనవరి 31 ,గీసుకొండ :**



వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకునేందు సోషల్? మీడియా వైరల్? మహిళా అఘోరీ ఆలయానికి వచ్చింది. దీంతో ఆమెను చూడడానికి స్థానికులు అక్కడికి గుంపులుగా చేరుకున్నారు. ఓ సందర్భంలో వారందరినీ చూసి అఘోరి వారిపై అసహనం వ్యక్తం చేశారు. అందులో ఓ వృద్ధుడు ఆమెతో కాసేపు వాధించారు. అఘోరీ అంటూ అందరినీ మోసం చేస్తున్నా వంటూస్థానికులు అరిచారు.144సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాకుంభ మేళాకు వెళ్లకుండా ఇక్కడ ఏం చేస్తున్నావ్ అని ప్రశ్నించారు. సాధువులు, నాగ సాధువులు అందరూ అక్కడికి వెళ్తుంటే, నువ్వు వెళ్లలేదా? అని నిలదీశారు. దీంతో కోపానికి గురైన అఘోరీ కారు అద్దాలు పగులకొట్టడానికి వెళ్లింది.

**మనం అందరం బాధలో ఉన్నాం**

దాన్ని ఆపేందుకు వెళ్లిన వృద్ధుడిని కొట్టడానికి వెళ్లింది. స్థానికులు ఒక్కసారిగా కేకలు వేశారు. అందరూ ఆమెను నకిలీ అఘోరివని గట్టిగా అరిచారు. దీంతో పెట్రోల్? క్యాన్? తీసుకుని హల్?చల్? చేసింది. తానూ మనిషినేనని, తనను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించింది. ఒక వ్యక్తి సెల్ఫీ కోసం ప్రయత్నించగా, ఫోన్? లాక్కొని కింద పడేసింది. గుడికి వచ్చిన తనతో సెల్ఫీ ఏంటని అతన్ని కొట్టింది. తర్వాత ఆమె దగ్గరికి వచ్చిన కొందరితో మాట్లాడి, 'మనం అందరం బాధలో ఉన్నాం, భగవంతుడు చల్లగా చూడాలి' అంటూ కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది.

# బర్త్ డే చేయలేదని బుడ్డోడు ..

- కోరికను కూడా నెరవేర్చారు.పోలీసులు

**టి మీడియా, జనవరి 31, నాగ్‌పూర్:**
మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో పోలీసుల మానవత్వం కనిపించింది. నాగ్‌పూర్ పోలీసుల ఈ సున్నితత్వం చాలా మంది తల్లులను కంటతడి పెట్టించింది. నాగ్‌పూర్ నగరంలో 10 ఏళ్ల బాలుడి తీరుపై కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ బాలుడు ఏకంగా ఇల్లు వదిలి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. రోడ్డు వెంబడి ఒంటరిగా ఉన్న బాలుడిని నాగ్‌పూర్ పోలీసులు గుర్తించారు. అలాగే అతని కోరికను కూడా నెరవేర్చారు.పోలీసుల నుండి అందిన సమాచారం ప్రకారం, నాగ్‌పూర్‌లో నివసిస్తున్న 10 ఏళ్ల సంచిత్ అరవింద్ నారద్ పుట్టినరోజు జనవరి 30. అయితే కొన్ని కారణాల వల్ల సంచిత్ తల్లిదండ్రులు అతని పుట్టినరోజు జరుపుకోలేకపోయారు. అలాంటి పరిస్థితిలో, సంచిత్ మనస్తాపానికి గురయ్యాడు. ఈ కారణం చేత బాలుడు ఇంటిని వదిలి ఎక్కడికో వెళ్లిపోయాడు. చాలా సేపటికి సంచిత్ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు అన్ని చోట్ల వెతికారు. అనంతరం నేరుగా వథోడా పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.తల్లిదండ్రుల నుంచి సమాచారం అందిన వెంటనే పోలీసులు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. సంచిత్ కోసం వివిధ పోలీసు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. రాత్రి 7 గంటలకు స్వామినారాయణ ఆలయ ప్రాంగణంలో అతను సురక్షితంగా కనిపించాడు. పుట్టిన రోజు జరుపుకోలేక కోపంతో ఇంటి నుంచి వెళ్లిపోయానని సంచిత్ పోలీసులకు, తల్లిదండ్రులకు తెలిపాడు. అటువంటి పరిస్థితిలో, పోలీసులు అతని కోరికను తీర్చారు. అతని కోసం ఒక కేక్ తీసుకువచ్చారు.కేక్ చూడగానే సంచిత్ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తగాదాలు, హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాల గురించి రోజువారీ నివేదికల మధ్య, సంచిత్ పుట్టినరోజు వేడుకను నిర్వహించారు పోలీసులు. ఎంతో కఠినంగా ఉండే పోలీసులలోనూ ఇంత సున్నితమైన మనస్తత్వం ఉంటుందని నిరూపించారు.





## మృతురాలి కుటుంబానికి అండగా ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ మండల కేంద్రం నగరాల గ్రామానికి చెందిన కేశపాగ బాలమసమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి మృతికి సంతాపం తెలియచేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని వారు తెలియజేయడం జరిగింది. ఆదిత్య రెడ్డి ఆదేశాల మేరకు వారు అర్థిక సాయం మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ యస్ పురుషోత్తం యాదవ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చందు, శ్రీరంగాపూర్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు, అనిల్, తదితరులు పాల్గొన్నడం జరిగింది .

## ఆత్మకూరులో పట్టపగలే చోరీ


**టీ మీడియా, జనవరి 31 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం మణికంఠ కాలనీలో పట్టపగలే చోరీ జరిగింది. మణికంఠ కాలనీకి చెందిన సహదేవ్, జయమ్మ దంపతులు ఈరోజు ఉదయం ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం వచ్చి చూడగా ఇంటి తాళం విరగ్గొటి ఉండడాన్ని గమనించిన జయమ్మ ఇంట్లోకి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగ్గొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువా తాళం తీసి అందులో ఉన్న ఆరు తులాల బంగారు అభరణాలు, ఎనిమిది తులాల వెండి, 50 వేల నగదు తీసుకెళ్లారు.ఈ విషయమై ఇంటి యజమాని సహదేవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆత్మకూరు సిఐ, శివకుమార్ ఎస్ఐ నరేందర్ చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## హస్ముద్దిన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం 17 వ వార్డు కు చెందిన హస్ముద్దిన్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి వెంట స్టార్ రహీం, ఎండి జోహెబ్ హెుస్సేన్, గులాం కదర్ ఖాన్, ఎకె పాషా, చిట్యాల రాము, సూర్య వంశం గిరి, సాదిక్, వహీద్ యూసుఫ్ తదితరులు ఉన్నారు.

## ఈదమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు


**టీ మీడియా, జనవరి 31, వనపర్తి బ్యూరో :**




కొల్లాపూర్ ప్రజల ఆరాధ్య దైవం, ఆదిపరాశక్తి ఈదమ్మ తల్లి దేవత పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో గౌరవ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణంలో ఈదమ్మ తల్లి గుడి పునః నిర్మాణం,విగ్రహాల పునః ప్రతిష్ఠ అత్యంత వైభవంగా తన సొంత ఖర్చులతో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం.విజయమ్మ హర్షవర్ధన్ రెడ్డి దంపతులను అభినందించారు.ఈ ఆలయ పునః ప్రతిష్ఠకు అహర్నిశలు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డినీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాటా మ్యాజిక్ అసోసియేషన్ ఎన్నికలు

**టీ మీడియా,జనవరి 31,గోదావరిఖని :**





గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న టాటా మ్యాజిక్ అసోసియేషన్ ఎన్నికలలో శుక్రవారం ఘన విజయం సాధించారు.ఈ ఎన్నికలలో అధ్యక్షులు గా మారపల్లి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు గా తాటిపాముల లక్ష్మీనారాయణ,గెలుపొందరు.ఈ సందర్భంగా పలువురు గెలుపొందిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.టాటా మ్యాజిక్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయా సమస్యలపై దృష్టి సారించాలని వారు కోరారు.

## కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ వేడుక

- ఆర్యవైశ్య సంఘం పూజలు, అన్నదానం

**టీ మీడియా,జనవరి 31,గోదావరిఖని :**



ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎన్టిపిసి పట్టణ చిలుకలయ్య గుడిలో అమ్మవారికి మహిళలు విశేష పూజలు నిర్వహించి,ఒడిబియ్యం నైవేద్యం సమర్పించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారికంగా కన్యక పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.కొత్తగా జరగబోయే మహాసభ అధ్యక్షులు నూతన ఎలక్షన్లలో గెలిచిన అధ్యక్షుడు ఇట్టి విషయాన్ని పరిగణంలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప మల్లేశం,అధ్యక్షులు రావికంటి అంజయ్య, క్యాషియర్ రావికంటి హరీష్,వీఆర్వో గౌరిశెట్టి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు రావికంటి శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం మహిళలు,సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాడ వీధుల్లో టిటిడి ఛైర్మన్ పరిశీలన

**టి మీడియా, జనవరి 31 ,తిరుమల :**



ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా తిరుమల మాడ వీధుల్లో జరుగుతున్న ఏర్పాట్లను టిటిడి పాలకమండలి సభ్యులు, టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఇంఛార్జి సివిఎస్వో శ్రీ మణికంఠ చందోలుతో కలిసి శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ పరిశీలించారు.తిరుమల మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన చలువ పందిళ్లను, గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లను, భక్తులు నడిచే సమయంలో వేడి లేకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులు సౌకర్యవంతంగా శ్రీవారి వాహన సేవలను వీక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తొలుత వాహన మండపానికి చేరుకున్న టిటిడి ఛైర్మన్, పాలక మండలి సభ్యులు, టిటిడి ఈవో, అదనపు ఈవో, తిరుపతి జేఈవో, ఇంఛార్జి సివిఎస్వో, టిటిడి అధికారులు నాలుగు మాడ వీధుల్లో కలియ తిరిగారు.ఈ తణిఖీల్లో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, శ్రీ ఎమ్మెస్ రాజు, శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీ ఆనంద్ సాయి, శ్రీ శాంతారామ్, శ్రీ నన్నపనేని సదాశివరావు, శ్రీ నరేష్, శ్రీ నర్సి రెడ్డి, టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మణికంఠ చందోలు, సీఈ శ్రీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపిద్దాం

- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**టీ మీడియా,జనవరి 31, చిన్నంబావి:**



నియోజకవర్గంలోని ప్రజల సంపదను, ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని కొల్లగొట్టే అవినీతిపరులను, అక్రమార్కుల,ను సమాజంలో దోషులుగా చూపిస్తామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాతూ. సమాజంలో రోజురోజుకు అవినీతి అక్రమాలు మితిమీరిపోతున్నాయని, అన్ని వ్యవస్థలలో స్వార్థపరులు ఎక్కువై ప్రజల గురించి ఆలోచించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు, చైతన్యం కోసం ప్రత్యేక ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే జిల్లా కమిటీలు, మండలాల కమిటీలు, జోనల్ కమిటీలు, వేస్తామని తెలియజేశారు. ఈ కమిటీల ద్వారానే ప్రజల సమస్యలు అవినీతి, ను గుర్తించి సమస్యలను సంస్థ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది అనే ఉద్దేశంతోనే గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోన మార్పు తీసుకురావడం కొరకే ఈ కమిటీలు ఏర్పాటు చేస్తాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇమ్మడి ప్రణయ్, బూర్ల వంశీ, కాసారపు శ్రీనివాస్ గౌడ్, అనిల్ రెడ్డి, రవి గౌడ్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు ప్రార్థనా శాలువాల పంపిణీ

**టి మీడియా, జనవరి 31మహబూబ్నగర్ :**
హజ్రతే సయ్యదా జైనబ్ అలైహిసలాం జయంతిని పురస్కరించుకొని గులేమానే ఆహ్లెబైత్ మహబూబ్నగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల-3 పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ప్రార్థనా శాలువాలు (దుప్పటాలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సయ్యదా జైనబ్ త్యాగం. ధైర్యసాహసాల గురించి బాలికలకు వివరించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సయ్యదా జైనబ్ స్ఫూర్తితో బాలికలు పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలను అదిరోహించాలని కోరారు. కార్యక్రమంలో బాలికల-3 పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ, గులేమనే ఆహ్లెబైత్ అధ్యక్షులు మీర్ షోయబ్ అలీ, సభ్యులు జహంగీర్ పాష ఖాద్రీ, మహ్మద్ ఫారూఖ్ ఖాన్, సయ్యద్ అమీర్, మహ్మద్ అబ్దుల్ రహెమాన్, మహ్మద్ నజీర్, సయ్యద్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ నూతన భవనం ప్రారంభం

**టీ మీడియా ,జనవరి 31 ,దేవరకద్ర :**



దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో నూతన ఎంపీడీఓ ఆఫీస్ ప్రారంభోత్సవం లో పాల్గొని, ఎంపీడీవో ఆఫీస్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి సౌకర్యాలు లేకుండా, మండల ఏర్పాటుకు గెజిట్ లేకుండా తూతూ మంత్రంగా మండలం ను ఏర్పాటుచేసిందని తద్వారా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజలతోపాటు జీతాలు రాక ఆఫీసర్లు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ మంత్రిని కలిసి మండల ఏర్పాటను గెజిట్ చేయించి, మండల పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో ఎమ్మార్వో ఆఫీస్ , ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నామని తెలియజేసారు.

## హెూటల్ ఊర్వశి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

**టీ మీడియా జనవరి 31 ఆత్మకూరు:**



ఊర్వసి హెూటల్ కస్టమర్ల ప్రజల ఆశీర్వాదం వల్ల ఊర్వసి హెూటల్ విజయవంతంగా 24 సంవత్సరములు పూర్తిచేసుకుని నేటికీ 25 వ. సంవత్సర వార్షికోత్సవాలు సందర్భంగా (సిల్వర్ జూబ్లీ) ఊర్వసి హెూటల్ కస్టమర్లకు ధన్యవాదములు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుమారుడు వాకిటి మురారి బాబు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు కస్టమర్లు మరియు ఈ ప్రాంతంలో ఉన్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీసర్లు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న ఊర్వశి హెూటల్ కు వచ్చి మా యొక్క ఆతిథ్యమును స్వీకరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకులు రహమతుల్లా షబ్బీర్, గంగాధర్, నాగేశ్వర్, దామోదర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 3రెట్లు వేగంతో ఎన్డీఏ పాలన

(మొదటిపేజీ తరువాయి..)

మూడు రెట్లు వేగంతో పనిచేస్తోందని కొనియాడారు. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**'పేదల కోసం అనేక పథకాలు'**

దేశంలో పేదరిక నిర్మూలక కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ముర్ము తెలిపారు. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చామని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు వేగంగా అమలుచేస్తున్నామని వెల్లడించారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించామని స్పష్టం చేశారు.ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తున్నాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. కేంద్ర సర్కార్ విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటు చేశాం. సంస్కరణలు వేగవంతంగా చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాగుతున్నాం" అని ముర్ము ప్రసంగించారు.

**మహిళా సాధికారిత కోసం కృషి : ముర్ము**

అలాగే దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారని ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారని ప్రశంసించారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగుని తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పిస్తున్నామని, 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా ముందున్న లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను మొదలుపెట్టాం. కృత్రిమ మేధ రంగంలో భారత ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఈ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా ఉద్భవించాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసలు కురిపించాయి" అని ముర్ము ప్రసంగించారు.

## రథసప్తమి సందర్భంగా పలు సేవలు రద్దు

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తున్నట్లు వివరించారు. అలాగే ఈ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3వ తేదీన ఎలాంటి సిఫార్సు లేఖలనూ తీసుకోవడం లేదని వెల్లడించారు. ఇక ప్రత్యేక ప్రవేశ దర్శనం(రూ.300) టోకెన్లు ఉన్న భక్తులు ఎక్కువ సమయం క్యూ లైన్లలో వేచి ఉండకుండా ఉండేందుకు నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్టు చేయాలని భక్తులకు సూచించారు.

**విస్తృత ఏర్పాట్లు**

రథసప్తమి నాడు తిరుమలలో శ్రీవారి దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. మాడ వీధుల్లో వాహన సేవల దర్శనాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. మాడ వీధుల్లో భక్తులకు ఎండ, చలి నుంచి రక్షణ కోసం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రథసప్తమి వేళ 8 లక్షల లడ్డూ ప్రసాదాలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.